


అది రాజమండ్రిలో ఓ వీధి. వీధి అనేకన్న సందు అంటే బాగుంటుంది. ఆ సందులో ఓ పెంకుటిల్లు. ఆ ఇంటి రూపురేఖలు ఇంటి యజమాని ఆర్థికదుస్థితిని సూచిస్తున్నాయి. ఇంటి మీద

ఎంకులు నల్లబడి అక్కడక్కడ గడ్డి, గాలివానకు మొక్కలూ పెరుగుతున్నాయి. ఇంటిముందు మెట్లకి సిమెంటు ఊడిపోయి ఇటు కలు ఎర్రగా బయటకి తొంగి చూస్తున్నాయి. పై మెట్టుమీద ద్వారబంధాని కానుకుని కూర్చొని ఉన్నాడు రామశాస్త్రి- గృహమేధి. చూరుకి ఓ అట్టబోర్డు వ్రేలాడ గట్ట బడి ఉంది. దానిమీద సుద్దముక్కతో 'ఇచ్చట వడికిన జంధ్యములు టోకు గాను, చిల్లరగాను అమ్మబడును' అని ఉంది.

రామశాస్త్రి నిర్మానుష్యమైన వీధివైపు చూస్తున్నాడు. జ్యేష్ట మాసపు ఎండలు తీవ్రంగా ఉన్నాయి. అతని ముఖం మీద గడ్డం వారం రోజులై క్షురకర్మ ఎరగదు. ఉదయంనుంచి కడుపులో ఆకలి పేరుకుని ఉంది.

ఇవాళ ఒక్క జంధ్యప్పోగు కూడా అమ్ముడవలేదు. పవిత్ర మైన యజ్ఞోపవీతమంటే ప్రజలకి ఎంత చులకన భావం ఏర్పడిందో తలచుకుని విచారించాడు రామశాస్త్రి. ఈ రోజుల్లో జంధ్యాలు వడుక్కునే వృత్తి లాభసాటి కాదు. తండ్రి అతనికి కాస్త ముక్కాముత్రా చెప్పించాడు గాని అదెందుకూ పనికిరాలేదు. అటు ఇంగ్లీషు చదువూ అబ్బలేదు. అతనికి ఓ దారి చూపించకుండానే 'హరీ' మన్నాడు తండ్రి. అప్పటి నుంచి జంధ్యాలు వడుక్కుంటూ, బ్రాహ్మణార్థాలకి ఎవరైనా పిలిస్తే వెళుతూ, స్వంత ఊళ్లో మిగిలిన ముక్కనుంచి రాలిన నాలుగ్గింజలు రైతులిస్తే—అవి తింటూ బండి లాక్కొస్తున్నాడు. కాని ఇటీవల మరీ రోజు గడవడమే గగనమై పోతోంది. 'దేశానికి ఏదో అరిష్టం పట్టింది' అనుకున్నాడు రామశాస్త్రి.

కామాక్షమ్మ వచ్చి గుమ్మం దగ్గర నిలబడింది. పసుపు రాసుకున్న ఆమె ముఖంలో నిరాశా, నీరసమూ గూడు కట్టుకుని ఉన్నాయి. "లేవండి!" అందామె మాటా, నిట్టూర్పూ కలిపి.

రామశాస్త్రి లేవలేదు. కొంత సేపుండి, "నాలాంటివాడు బతగ్గూడదే!" అన్నాడు.

కామాక్షమ్మ కేమీ బోధపడలేదు.

"జంధ్యాలు వొడుక్కోవడం తప్ప ఇంకేమీ చేతగానివాడు, బతక్కూడదు!" అన్నాడు రామశాస్త్రి మళ్ళీ. అతనికంఠం దీనంగాఉంది.

"చాల్లెండి! ఆ అఘాయిత్యపు మాటలూ, మీరూను! ఎల్లకాలం ఒక్కలాగే ఉంటుందా?" అని మందలించింది కామాక్షమ్మ.

ఆ సమయంలో వీధంట నర సింగరావు వెళ్ళడం తటస్థించింది. నరసింగరావు నల్లగా వుంటాడు. తెల్లటిబట్టలు వేసుకుంటాడు నౌఖరీ చేస్తున్నాడు అక్కడెక్కడో. అతని తలలో ఎన్నోఊహలున్నాయి. అవ కాశం వస్తే అవి కార్యరూపం ధరి స్తాయి. ఇప్పుడునరసింగరావుఓతెల్ల దొరల ముఠాని ధవళేశ్వరం తీసు కొచ్చాడు. వాళ్లకి అతను ఎస్కార్ట్ గైడు అన్న మాట. ఆ నరసింగ రావు ఇప్పుడు రామశాస్త్రి ఇంటి ముందునుంచి వెళుతున్నాడు.

వెళుతున్నవాడు ఆగి అట్ట బోర్డు చదివాడు. అతనికి ఓ ఊహ వచ్చింది. 'దొరలకి హిందూమతం, ఆచారాలు అంటే చాలా ఆసక్తి. రెండు జంధ్యాలు తీసుకువెళ్ళి చూపించి, అవేమిటో వివరించి చెప్పితే సంతోషిస్తారేమో!'

ఇంటివేపు అడుగువేశాడు నర సింగరావు. రామశాస్త్రి కళ్ళు ఆశగా వెలిగి అనుమానంతో ఆరి పోయాయి. 'వీడు ఏ అడ్రస్ కను

## రచయితలకు మనవి

'విజయ'లో ప్రచురణార్థం పంపే కథలు, నవలలు, కార్టూన్స్, జోక్స్, వ్యాసాలు-ఏవైనా సరే ప్రచురణార్హం కాని వాటిని తిప్పి పంపగోరు వారు, తగినంత పోస్టేజీ అంటించిన కవర్లను జత చేయవలసిందిగా కోరుతున్నాం. అప్పుడే నిరాకరించిన వాటిని తిప్పి పంపటం జరుగుతుంది. ఆ తర్వాత ఉత్తర ప్రత్యుత్తరాలు జరిపి ప్రయోజనముండదు. 'బాపు అభిమానుల పేజీ'లో పాల్గొనే పాఠకులు, తమ సంభాషణలను కార్డుమీద వ్రాసి పంపితే చాలు.

రచనలు పంపవలసిన చిరునామా :

ఎడిటర్,

'విజయ'

80-ధనలక్ష్మి కాలనీ,

మద్రాసు-600 026.

కోవడానికి వస్తున్నాడో! చూస్తే జంధ్యాలు కొనే మొహంలా లేదు. ఏ కులంవాడో ఏమిటో?' అను కున్నాడు మనసులోనే. కష్టమర్ని చూసి కామాక్షమ్మ లోపలికి తప్పు కుంది.

జంధ్యాలు బేరమాడేడు నరసింగరావు. చవగ్గానే ఉన్నాయి కదా అని ఓ అయిదో ఆరో ఇమ్మన్నాడు. రామశాస్త్రికి లోపల అనుమానం పీకుతూంది. సందే హిస్తూనే అడిగాడు. "బాబూ, మీరేమీ అనుకోకపోతే ఒక మాట. తమరు....ఏ వర్ణస్థులు?"

నరసింగరావు కనుబొమలు ముడిచి తమాయించు కున్నాడు. చిరునవ్వు నవ్వుతూ, "నేను హరిజనుణ్ణి. అయినా ఇవి నాకు కాదులెండి! పని ఉంది, ఒకరి కివ్వాలి!" అన్నాడు.

రామశాస్త్రికి పెద్ద సమస్యే వచ్చిపడింది. 'గాయత్రి స్వరూప మైన యజ్ఞోపవీతాన్ని చూస్తూ చూస్తూ ఒక మాలవాడికి అమ్ము కోవడమా?' మనసు వద్దు వద్దని ఘోషించింది. కాని, రాక రాక వచ్చిన బేరం...అయిదారు కొంటా నంటున్నాడు.'

విషయం గ్రహించిన నరసింగ రావు, "పంతులుగారూ! మీరు అమ్ముతున్నారు, నేను కొంటు న్నాను. కులాల తేడా మీకూ నాకే గాని డబ్బుకు లేదు కదా! సందే హించకండి!" అన్నాడు.

అతడికీ ఏ మూలో రామశాస్త్రి మీద జాలి కలిగింది. అయిష్టంగానే జంధ్యాలు ఇచ్చి డబ్బుపుచ్చు కున్నాడు రామశాస్త్రి.

ఆ సాయంత్రం దొరలంతా నరసింగరావు తెచ్చిన ఆర్టికల్స్ చూచి చాలా ప్లీజ్ అయ్యేరు. వాటిని తెచ్చినందుకు వారి నుండి పారితోషికంగా ఇండియన్ కరెన్సీయే పుచ్చుకున్నాడు అతను.

వాళ్ళు వాటిని భద్రంగా తమ దేశం తీసుకు వెళ్ళారు. 'ది హిందూ కల్చర్ అండ్ ట్రెడి షన్'కి సంబంధించిన ఒక ఎగ్జి బిషన్‌లో వాటిని ప్రదర్శించారు. యజ్ఞోపవీతం, గాయత్రీ మంత్రం, ఉపనయనం, సంధ్యావందనం మొదలయిన విషయాల గురించి ఇంగ్లీషులో పూర్తి వ్యాఖ్యానం తోబాటు అమెరికా వెళ్ళి ఆ ప్రదర్శనని తిలకించిన ఓ భారత దేశపు మంత్రి పుంగవుడు, భారత అమెరికా దేశాలమధ్య సాంస్కృ తిక సంబంధాలు ఉట్టిపడుతున్నం దుకు తన హర్షాన్ని వెలిబుచ్చాడు.

ఆ జంధ్యాల్ని తయారు చేసిన తకిలీ మరి నూలు లేక మూలపడి తుప్పు పట్టింది. ✱